క్లుప్తంగా

జగన్నాథాచార్యులకు ఉగాది పురస్కారం



జగన్నాథాచార్యులను సత్కరిస్తున్న జిల్లా దేవదాయశాఖాధికారి ప్రసాద్

పాతపట్నం: స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయం అర్చకుడు సి.హెచ్.జగన్నాథాచార్యులకు జిల్లా స్థాయిలో ఉత్తమ అర్చకుడిగా ఉగాది పురస్కారాన్ని మంగళవారం అరసవల్లి సూర్యనారాయణ స్వామి సన్నిధిలో జిల్లా దేవదాయశాఖాధికారి బీఆర్‌వీవీ ప్రసాద్ అందజేశారు. ఉగాది పురస్కారంతోపాటు రూ.10,116 నగదు, ప్రశంసాపత్రం అందించారు. సూర్యనారాయణస్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పురస్కారం తనకు దక్కడంపై జగన్నాథాచార్యులు ఆనందం వ్యక్తం చేశారు. పాతపట్నం నీలమణిదుర్గ ఆలయం ఈఓ టి.వాసుదేవరావు, అరసవెల్లి ఆలయం ఈఓ చంద్రశేఖర్, అర్చకులు ఇప్పిలి శంకరశర్మ పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి



సి.హెచ్.సాయిగీత

హిరమండలం: మండంలో రోజురోజుకూ ఎండలు మండుతున్నాయి. ఈ ఎండల తీవ్రత వల్ల ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని హిరమండలం పీహెచ్‌సీ వైద్యాధికారి సి.హెచ్.సాయిగీత అన్నారు. వేడిగాలులు కారణంగా వడదెబ్బ తగిలే అవకాశం ఉందన్నారు. సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకంగా మారుతుందన్నారు. వడదెబ్బ వల్ల మరణాలు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమతంగా ఉండాలన్నారు. 65ఏళ్లు పైబడినవారు, గర్భిణులు, బాలింతలు, పసి పిల్లలు, గుండె జబ్బు, అధిక రక్తపోటు కలిగినవారు జాగ్రత్తగా ఉండాలన్నారు. వడదెబ్బకు గురైనవారు వెంటనే డాక్టర్‌ను సంప్రదించి ప్రథమ చికిత్స చేసుకోవాలని సూచించారు.

మహిళా ఓటర్లే అధికం

సారవకోట: రానున్న సాధారణ ఎన్నికల్లో నరసన్నపేట నియోజకవర్గంలో మహిళా ఓటర్లే అధికంగా ఉండటంతో వారే కీలకం కానున్నారు. ఈ నియోజకవర్గంలో 2,12,933 మంది ఓటర్లు ఉండగా.. దీంట్లో పురుషులు 1,06,321 మంది, మహిళలు 1,06,599 మంది ఉన్నారు. జలుమూరు మండలంలో 25,461 మంది పురుషులు, 25,411 మంది మహిళలు, నరసన్నపేట మండలంలో 31,790 మంది పురుషులు, 32,447 మంది మహిళలు, సారవకోట మండలంలో 21,757 మంది పురుషులు, 21,977 మంది మహిళలు, పోలాకి మండలంలో 27,313 మంది పురుషులు, 26,764 మంది మహిళలున్నారు. నాలుగు మండలాల్లో ట్రాన్స్ జెండర్స్ 13 మంది ఉన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు



కారు పత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

బూర్జ: మండలంలోని కురింపేట గ్రామం ప్రధాన రహదారిలో ఫ్లెయింగ్ స్క్వాడ్ ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల టీమ్ మెజిస్ట్రేట్ ఏఈ సోమేశ్వరరావు ఆధ్వర్యంలో ఆమదాలవలస–పాలకొండ రోడ్డులో వాహనాలను మంగళవారం క్షుణ్ణంగా పరిశీలించారు. ఏఆర్ ఏఎస్సై వై.వెంకటేశ్వరరావు, కానిస్టేబుల్ సత్యనారాయణ, లక్ష్మణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటస్వామికి స్వర్ణకంకణం ప్రదానం



స్వర్ణకంకణం అందుకుంటున్న వెంకటస్వామి

శ్రీకాకుళం: హైదరాబాద్‌కు చెందిన విశ్వజ్యోతి జ్యోతిష్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో రాజమండ్రిలో జరిగిన క్రోధి నామ సంవత్సర ఉగాది పురస్కారాల్లో భాగంగా అరసవల్లికి చెందిన మంత్రి వెంకటస్వామి మూడో సారి స్వర్ణకంకణ పురస్కారాన్ని అందుకున్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పిడపర్తి భాస్కర సుబ్రహ్మణ్య శాస్త్రి, పుచ్చా శ్రీనివాసరావు, లక్కా విజయ సుబ్రహ్మణ్య సిద్ధాంతి, ఇంద్రకంటి వెంకట గోపాలకృష్ణ శర్మలు ఆయన్ని సత్కరించి స్వర్ణకంకణం అందజేశారు.



నరసన్నపేట: వేంకటేశ్వరాలయంలో రామావతారంలో దర్శనమిచ్చిన స్వామివారు



ఎల్.ఎన్.పేట: కృష్ణాపురం వద్ద పొలంలో సేంద్రియ గత్తం వేస్తున్న రైతు



సారవకోట: గుమ్మపాడు శివాలయ ఆవరణలో పంచాంగ శ్రవణం చేస్తున్న పురోహితులు



నరసన్నపేట: దేశవానిపేట బీసీ బాలికల వసతి గృహంలో ఉగాది పచ్చడి తయారుచేస్తున్న సిబ్బంది, విద్యార్థినులు

వేడుకగా ఉగాది

తెలుగువారి సంప్రదాయ పండుగ ఉగాదిని మంగళవారం ఊరూరా ఘనంగా నిర్వహించారు. క్రోధి నామ సంవత్సరం ప్రారంభం సందర్భంగా పట్టణం, గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. తెల్లవారుజాము నుంచే ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాలను ఉత్సవ కమిటీలు సుందరంగా అలంకరించాయి. అర్చకులు, పురోహితులు పంచాంగ శ్రవణం చేశారు. రాశి ఫలాలను తెలుసుకోవడానికి చాలామంది ఆసక్తి చూపారు. రైతులు ఏరువాకను ప్రారంభించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని మొక్కుకున్నారు. ఉగాది సందర్భంగా పండితులను సత్కరించి గౌరవించారు. నాయకులు, అధికారులు సంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్నారు. వస్త్ర, బంగారు దుకాణాలు కొనుగోలుదారులతో రద్దీగా కనిపించాయి.

– సాక్షి నెట్‌వర్క్



పాతపట్నం: నీలమణిదుర్గ అమ్మవారి ఆలయంలో క్యూలో ఉన్న భక్తులు



ఆమదాలవలస: పాలపోలమ్మను దర్శించుకుంటున్న స్పీకర్ తమ్మినేని సీతారాం, కుటుంబ సభ్యులు



పాతపట్నం: నీలమణిదుర్గ ఆలయంలో పంచంగ శ్రావణం చేస్తున్న అర్చకుడు



జలుమూరు: శ్రీముఖలింగంలో పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్న అర్చకులు



నరసన్నపేట: చిక్కాలవలసలో పంచాంగ శ్రావణం నిర్వహిస్తున్న పండితులు



హిరమండలం: నీలామణి దుర్గ ఆలయం వద్ద క్యూ కట్టిన భక్తులు



నరసన్నపేట: జట్టు కలాసీ సంఘ భవనం వద్ద పూజలు చేస్తున్న కలాసీ సంఘ ప్రతినిధులు



ఆమదాలవలస రూరల్: పొన్నాంపేటలో పంచాగ శ్రవణం నిర్వహిస్తున్న పండితులు



ఎల్.ఎన్.పేట: చింతలబడవంజలలోని రామాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



సారవకోట: అలుదు రామాలయం ఆవరణలో పంచాంగ శ్రవణం చేస్తున్న పురోహితుడు



నరసన్నపేట: ఎస్సీ బాలికల వసతి గృహంలో ఉగాది పచ్చడిని విద్యార్థినులకు పంపిణీ చేస్తున్న మేట్రిన్ ప్రభావతి



ఆమదాలవలస: భవిత స్కూల్‌లో సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా నృత్యం చేస్తున్న చిన్నారులు



ఆమదాలవలస: కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న బంగారు దుకాణం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- ఎన్నికల ప్రచారానికి అనూహ్య స్పందన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



ప్రచారంలో పాల్గొన్న గ్రామస్తులు

జలుమూరు: పరిపాలనలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. రాణ పంచాయతీలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విద్యతోనే ప్రగతి సాధ్యమని భావించి కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నాడు–నేడు ద్వారా అభివృద్ధి చేసిన నేత సీఎం జగన్ అని అన్నారు. సచివాలయాల ద్వారా పాలనను గ్రామ స్థాయికి తీసుకువచ్చామన్నారు. మళ్లీ జగనన్నను సీఎం చేస్తే మన అందరి తలరాతలు మారుతాయని, దీనికి నిదర్శనం ఈ ఐదేళ్ల పాలనను గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. దుంగ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో పెద్ద ఎత్తున మహిళలు, గ్రామస్తులు పాల్గొని ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, స్థానిక సర్పంచ్ దుంగ శాంతి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి.రమణి, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, అల్లాడ, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షులు ఎం.శ్యామలరావు, పి.రాజప్పలనాయుడు, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు బుక్కా లక్ష్మణరావు, మండల సలహాదారుడు పైడి విఠల్ రావు, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దామ మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు మద్దతుగా నిలవాలి..

మెళియాపుట్టి: సంక్షేమ పథకాలు, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి కోరారు. మండలంలోని వెంకటాపురం సచివాలయం పరిధిలోని పాత్రలోవ గిరిజన గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ ప్రభుత్వం చేస్తున్న మంచి తెలుసుకుని ఆదరించాలని, మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఈ ఐదేళ్లలో సీఎం జగన్ పాలన చూసి ఓటు వేయాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య, పాతూర్జ మండల నాయకుడు ఉదయ్‌కుమార్, కొత్తూరు సర్పంచ్ వసంతకుమారి, మారడికోట సర్పంచ్ పెద్దింటి భాగ్యం, కోఆప్షన్ సభ్యుడు భాస్కర్ దాస్, పీఏసీఎస్ అధ్యక్షుడు యు.బాలరాజు, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ శశిభూషణ్‌రావు, పార్టీ మండల కన్వీనర్ పల్లి యోగి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి



పాతపట్నం: ఎమ్మెల్యే రెడ్డి శాంతికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు

- ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: నియోజకవర్గంలోని ప్రజలందరూ క్రోధి నామ సంవత్సరంలో సుఖసంతోషాలతో ఉండాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆకాంక్షించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యేకు నియోజకవర్గంలోని పార్టీ నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. పాతపట్నం, మెళియాపుట్టి పీఏసీఎస్ అధ్యక్షులు ఎం.శ్యామ్‌సుందరరావు, బాలరాజు, పాతపట్నం, మెళియాపుట్టి మండలాలకు చెందిన నాయకులు కన్నబాబు, గణేష్ ప్రధాన్, చంద్రరావు, సంజీవరావు, ఉదయ్ కుమార్, రాజశేఖర్‌రెడ్డి, యోగి, రుషి, రవికుమార్, మెళియాపుట్టి మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రెడ్డి శాంతికి శుభాకాంక్షలు..

కొత్తూరు: పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతికి ఉగాది సందర్భంగా మండలానికి చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు సారిపల్లి ప్రసాదరావు, జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, ప్రచార కార్యదర్శి పంకజ్ దాస్, మండల కార్యదర్శి మతం పూర్ణ, ఎంపీటీసీ సభ్యుడు బోర ఆపీస్, పార్టీ నాయకులు గొంటి రమేష్, నరసింహారెడ్డి తదితరులున్నారు.



కొత్తూరు: ఎమ్మెల్యే రెడ్డి శాంతికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న బూర్లె శ్రీనివాసరావు

చలివేంద్రాల ప్రారంభం



పాతపట్నం: చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సత్యసాయి సేవా సమితి సభ్యులు



ఆమదాలవలస: చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సత్యసాయి సేవా సమితి సభ్యులు



పొందూరు: మజ్జిగ, అరటి పండ్లు పంపిణీ చేస్తున్న సత్యసాయి సేవా సమితి ప్రతినిధి

పొందూరు: పొందూరు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నెహ్రూ పార్క్ వద్ద చలివేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. మజ్జిగ, అరటి పండ్లను ప్రజలకు పంపిణీ చేశారు. ప్రతీరోజు ఈ సేవా కార్యక్రమం కొనసాగుతుందని సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దున్న రాధాకృష్ణ తెలిపారు.

పాతపట్నంలో..

పాతపట్నం: స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపంలోని బస్టాండ్ వద్ద సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కన్వీనర్ నాగుపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. మొదటి రోజు మజ్జిగ అందజేశారు. ప్రయాణీకులు, విద్యార్థులు, పంచాయతీ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఉపయోగ పడుతుందని సమితి సభ్యులు తెలిపారు. సమితి సభ్యులు అనంత కృష్ణ, రామరాజు, కృష్ణారావు, తిరుపతిరావు పాల్గొన్నారు.

ఆమదాలవలసలో..

ఆమదాలవలస: పట్టణంలోని మెట్టక్కివలసలో గల సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శివాలయం సమీపంలో మంగళవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నిత్యం రద్దీగా ఉండే ఈ జంక్షన్ వద్ద మజ్జిగ, మంచినీరు అందిస్తామన్నారు. సేవా సమితి సభ్యులు జనార్దనరావు, రవీంద్రబాబు, గజపతిరావు, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న చిరంజీవినాగ్

ఆమదాలవలస: బూర్జ మండలం నీలంపేట గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు దేవాడ ఈశ్వరరావుతో పాటు పలువురు మంగళవారం స్పీకర్ క్యాంప్ కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి పార్టీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన నచ్చి వైఎస్సార్‌సీపీలోకి చేరామని వారంతా తెలిపారు. నవరత్నాల పథకాల అమలతో అన్నివర్గాల ప్రజానీకం మనసు గెలిచిన నాయకుడు సీఎం జగన్ అని అన్నారు. పార్టీ నాయకులు జల్లు ఆది నారాయణ, మజ్జి నర్సింగరావు, శ్యామ్ సుందరరావు, లావేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.